క్లుప్తంగా

ఎంఈవోకు సన్మానం



ఎంఈవో రామచంద్రరావును సత్కరిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ

డుంబ్రిగుడ: మండలానికి నియామకమైన ఎంఈవో రామచందర్‌రావును మంగళవారం ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ మంగళవారం ఘనంగా సత్కరించారు. విద్యాశాఖలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా కృషి చేయాలని వారు కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాములు, నర్సింగరావు, ఎండీయూ జిల్లా అధ్యక్షుడు సునీల్, సర్పంచ్ వెంకటరావు, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, మాజీ ఎంపీటీసీ మొద్దు, వినోద్, త్రినాథరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

36 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమేష్

ముంచంగిపుట్టు: మండలంలోని దార్రెల పంచాయతీ చివుకుచింత గ్రామంలో డాక్టర్ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, 36 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. వైద్య సిబ్బంది ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రహదారిపై కూలిన భారీ చెట్టు



ఊడపాలెం నుంచి వంజరి మార్గంలో కూలిన భారీ వృక్షం

జి.మాడుగుల: మండలంలో గెమ్మెలి పంచాయతీ ఊడపాలెం–వంజరి రోడ్డు మార్గంలో భారీ వృక్షం మంగళవారం ఉదయం ఈదురుగాలులకు నేలకూలింది. దీంతో ఆయా మార్గంలో వాహన రాకపోకలు స్తంభించాయి. రోడ్డుకు అడ్డంగా చెట్టు కూలడంతో అత్యవసర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ఆయా ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊడపాలెం–వంజరి రోడ్డుకు అడ్డంగా పడిన భారీ చెట్టును తొలగించి రాకపోకల పునరుద్ధరణకు అధికారులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

దివ్యాంగుల చట్టాలపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

రంపచోడవరం: ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దివ్యాంగుల ర్యాలీ నిర్వహించారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కులు, చట్టాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం పీఎంఆర్‌సీ లో దివ్యాంగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

రంపచోడవరం: తమకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఐటీడీఏ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు మంగళవారం ధర్నా నిర్వహించారు. సీటు జిల్లా అధ్యక్షురాలు వాణిశ్రీ మాట్లాడుతూ ఆశ కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏపీవో జనరల్ సీహెచ్.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సిరిమల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండల కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. కనీస వేతనం అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు.

జగనన్న గోరుముద్ద మరింత రుచికరం

- చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- విద్యార్థులకు రాగిమాల్ట్ అందజేత

అరకులోయ రూరల్: విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం రాగి జావ చేరింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఎంఈవోలు ఇతర అధికారులు ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం రాగిజావను అందిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు రక్తహీనత తదితర సమస్యలు లేకుండా ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేస్తోందన్నారు. జగనన్న గోరుముద్ద మరింత రుచికరంగా మారిందన్నారు. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సుస్మిత రాగిజావ పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సుంక్ర, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రం, కొసాంగుడ గ్రామాల్లోని విద్యార్థులకు ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ రాగిమాల్ట్ పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకటరావు, నాయకులు శ్రీరాములు, నర్సింగ్, ఎంఈవో రామచందర్‌రావు, హెచ్‌ఎం బాలాజీ, విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: చట్రాయిపుట్టు పాఠశాలలో విద్యార్థులకు రాగిమాల్ట్‌ను ఎంఈవో బాబూరావు అందజేశారు. హెచ్‌ఎంలు సుధాకర్, పద్మ, సీఆర్పీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను ఎంపీపీ కోరాబు అనూషదేవి పంపిణీ చేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, ఎంపీటీసీ దారలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: కర్రిముఖిపుట్టు పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి,ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎంఈవో చెల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌లు రాగిజావ పంపిణీ చేశారు. సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ రాంప్రసాద్, నాయకుడు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: వై.బి.గొందూరులో విద్యార్థులకు హెచ్‌ఎం మత్స్యరాస మత్స్యరాజు రాగి జావ అందజేశారు.

సీలేరు: దుప్పులవాడ, దారకొండ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు.

కొయ్యూరు: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ బడుగు రమేష్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: గెద్దాడ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ వడగల ప్రసాద్, ఎంఈవో కె.సత్యనారాయణ తదితరులు రాగిజావ పంపిణీ చేశారు.

దేవీపట్నం: మండలంలో 64 పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసినట్టు ఎంఈవో వై.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: కిమ్మూరు పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు పంపిణీ చేశారు.మండలంలోని 84 పాఠశాలల్లోని 3,600 మంది విద్యార్థులకు మంగళవారం తొలిరోజు రాగి జావ అందించినట్టు ఎంఇఓ మల్లేశ్వరరావు తెలిపారు.

చింతూరు: మండల కేంద్రంతో పాటు ఎర్రంపేట పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను ఎంఈవో లక్ష్మీనారాయణ అందజేశారు. హెచ్‌ఎంలు సోడె శ్రీను, లక్ష్మణ్, విద్యాకమిటీ ఛైర్మన్లు జిక్రియా, నాగార్జున్, రమణి పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి అందజేశారు. సర్పంచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని 99 పాఠశాలల్లో 5,450 విద్యార్థులకు రాగిజావ అందిస్తున్నట్లు ఎంఈవో తాతబ్బాయిదొర తెలిపారు.

వై.రామవరం: పెద్ద ఊలెంపాడు పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను వైస్ ఎంపీపీ విశ్వమ్మ అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు రాగిమాల్ట్‌ను వైస్ ఎంపీపీ ఎం.గంగా భవాని, వడ్డిగూడెం సర్పంచ్ నర్సమ్మ పంపిణీ చేశారు. సత్యనారాయణ, రాంబాబు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంతో పాటు మర్రిగూడెం, కొండ్రాజుపేట, శబరికొత్తగూడెం పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు బాబూరావు, చంద్రయ్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు రాగిమాల్ట్‌ను జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, సర్పంచ్ కొండ జాకబ్ పంపిణీ చేశారు. కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, అనిల్ ప్రసాద్(బాబి), తహసీల్దార్ శ్రీనివాస రావు, ఇన్‌చార్జి ఎంపీడీవోమూర్తి, హెచ్‌ఎం ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో విద్యార్థులకు రాగి మాల్ట్ అందిస్తున్న ఎంపీపీ అనూష తదితరులు



కర్రిముఖిపుట్టులో విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న ఎంపీపీ సీతమ్మ,అధికారులు



విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, నేతలు



అరకులోయలో విద్యార్థులకు రాగిమాల్ట్ ఇస్తున్న సర్పంచ్ సుస్మిత, నేతలు



కొయ్యూరులో రాగిజావ అందజేస్తున్న ఎంపీపీ రమేష్, హెచ్‌ఎం రామారావు



గెద్దాడలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు తదితరులు



చింతూరులో రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంఈవో లక్ష్మీనారాయణ



ఎటపాకలో చిన్నారులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి



ఊలెంపాడులో రాగిజావను అందజేస్తున్న వైస్ ఎంపీపీ విశ్వమ్మ



కూనవరంలో రాగిమాల్ట్ అందజేస్తున్న ఎంపీపీ రంగమ్మ, జెడ్పీటీసీ విజయ తదితరులు



రాజవొమ్మంగిలో పిల్లలకు రాగి జావ వడ్డిస్తున్న దృశ్యం

ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ రమేష్‌తో కలిసి వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు మూర్తి కొలతలను వేయించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కుమ్మరిపుట్టులో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లడంతో యుద్ధప్రాతిపదికన 10 లక్షలు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు చెప్పారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్టు తెలిపారు. దామోదరం, గురుమూర్తి, సహదేవ్, వలంటీర్ గుండమ్మ, వీఆర్‌పీ పొదలం తదితరలు పాల్గొన్నారు.



డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు మూర్తి

దంత సంరక్షణపై అవగాహన

అడ్డతీగల: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాలల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు దంత సంరక్షణపై సీహెచ్‌సీ దంత వైద్యాధికారి అనూష అవగాహన కల్పించారు. దంత సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

కొయ్యూరు: రావణాపల్లి బాలికల పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో లోకులగాంధీ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సీఐ స్వామినాయుడు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి లోకులగాంధీ స్కాలర్‌షిప్‌లో భాగంగా తోడు ట్రస్టు ద్వారా రూ.15వేలు అందజేస్తున్నట్టు తెలిపారు. ట్రస్టు గౌరవ అధ్యక్షుడు కిరణ్, సభ్యులు అప్పలాజు, చంద్రరావు, రాజు, శివకుమార్, రమేష్, హెచ్‌ఎం మృదుబాషిణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ స్వామినాయుడు

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

అడ్డతీగల: అల్లూరి జిల్లా యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ విభాగ డైరెక్టర్‌గా అడ్డతీగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బొంకు దొరబాబు ఎన్నికయ్యారు.ఈ మేరకు అల్లూరి జిల్లా నూతన కౌన్సిల్ ఎన్నికలు చింతూరులో రాష్ట్ర కోశాధికారి గోపి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విల్సన్‌బాబు, మహేష్ ఆధ్వర్యంలో జరిగినట్టు అడ్డతీగల మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎస్.నాగప్రసాద్ తెలిపారు.అలాగే జిల్లా మహిళా సబ్‌కమిటీ సభ్యులుగా కమలరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా దొరబాబు, కమలరత్నం తదితరులను ఉమ్మడి తూర్పుగోదావరి ఎఫ్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ జిల్లా కౌన్సిలర్ తేజోరావు, అడ్డతీగల మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మదురెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల సీపీఎస్ కన్వీనర్ బాబు దొర, కోశాధికారి రాఘవు తదితరులు అభినందించారన్నారు. ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి సంఘం తరఫున కృషి చేస్తామన్నారు.

అర్హులందరికీ సాగు పట్టాలు

అనంతగిరి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం జడ్పీటీసీ గంగరాజు ఆధ్వర్యంలోని సాగులో భూములు గిరిజనులకే చెందాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు ఆందోళన చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా సాగు చేస్తున్న అర్హులైన గిరిజన రైతులకు సాగు పట్టాలు అందజేయాలన్నారు. టోకూరు సర్పంచ్ మోస్య, జనసేన నాయకుడు మురళి పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

అడ్డతీగల/రాజవొమ్మంగి: వివిధ ప్రమాదాల్లో గాయపడడంతో పాటు అనారోగ్యాలతో వైద్యం చేయించుకునే స్తోమత లేని 25 మందికి రూ.16 లక్షలు విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, మంగళవారం అందజేశారు. ఈ మేరకు మండలంలోని ఎల్లవరంలో జరిగిన ఒక కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు చేసిన చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, నేతలు

బ్రిడ్జి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: మండలం బొయితిలి–మద్దిగరువు గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు దృష్టి సారించాలని ఆమె కోరారు. మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు, ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కిముడు విశ్వ, సర్పంచ్ మాలన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల శ్రద్ధ అవసరం

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాల–1లో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం బి.మూర్తి మాట్లాడుతూ ఏ కారణంతోనైనా విద్యార్థులు ఇంటి కొస్తే తల్లిదండ్రులు వారిని వెంటనే పాఠశాలలకు పంపించాలన్నారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పీడీ నూకరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

వై.రామవరం: మండలంలోని కోట గ్రామం నుంచి చింతలపూడి గ్రామానికి రూ.50 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. చింతలపూడి పంచాయతీ వలసలో రోడ్డు పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. మ్యూటేషన్ ద్వారా మంజూరైన భూమి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. కోట గ్రామం నుంచి చింతలపూడి రహదారి సమస్యను ఎమ్మెల్సీ అనంతబాబుతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. దీనిపై జగనన్న స్పందించి నిధులు మంజూరు చేయించారన్నారు. మఠం భీమవరం మీదుగా గుర్తేడుకు రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులొచ్చాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ సన్యాసమ్మ, మండల కన్వీనర్ అప్పారావు, నాయకులు త్రిమూర్తులు, సత్యనారాయణ, రాజేశ్వరరావు, కనకరాజు, రమేష్, తహసీల్దార్ తాతారావు, గిరిజన సంక్షేమ డిఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

అరకులోయ రూరల్: అరకు, పాడేరు తదితర ప్రాంతాల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆదివాసీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మోహన్ అన్నారు. గిరిజనేతరులు ఎస్టీ కులధ్రువీకరణ పత్రాలు పొంది గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఆదివాసీ చట్టాలను పరిరక్షించాలన్నారు. సత్యనారయణ, శ్రీను, రాజు, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: టోకూరు పంచాయతీ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత విద్య అభ్యసించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జెడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ మోస్య, ఎంపీటీసీ రత్నకుమారి, సీడీపీవో సంతోషికుమారి, హెచ్‌ఎం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: స్థానికే కేజీబీవీలో జరిగిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో సీడీపీవో బాలచంద్రమణి దేవి మాట్లాడుతూ విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.డాక్టర్ గాయత్రి తదితరులు పాల్గొన్నాయి.

వెలగలపాలెంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

కొయ్యూరు: వెలగలపాలెం సచివాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సీఐ స్వామినాయుడు మంగళవారం సందర్శించారు. ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, నేత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తం

అనంతగిరి: పినకోట పంచాయతీ పందిరిమామిడి గ్రామంలో కాశీపట్నం పశు వైద్యాధికారి గణేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దిబ్బపాలెం, వెలగలపాడు, బల్లగరువు, చింతపాక, కోరపర్తి తదితర గ్రామాల్లో రెండు రోజులు శిబిరాలు నిర్వహించామన్నారు. ఆయా గ్రామల్లో 816 గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు వేశామన్నారు. పశువ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డుంబ్రిగుడ: మండలంలోని కితలంగి పంచాయతీ వయ్యా, పింపోల్‌గుడ, పరిశీల, పాడి తదితర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆదేశాల మేరకు సిబ్బంది మంగళవారం పశువువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వ్యాధులు సంభవించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 213 పశువులకు ఎఫ్‌ఎండీ వ్యాక్సిన్ వేశారు. పశు వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు వ్యాధులు సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే చికిత్స అందిస్తామన్నారు. సిబ్బంది ఆనంత్‌రావు, అప్పారావు, సంజీవ్, మనోజ్, రత్నం, మహేష్, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.